imma™

# Eenadu

## JNTU gets Rs 150 cr worth software for free

**Date: 29-01-2011 | Edition: Hyderabad | Page: 16 | Source: Bureau | Clip size (cm): W: 8 H: 11**





జేఎన్‌టీయూ(హెచ్)కి రూ.కోటి చెక్కును అందజేస్తున్న సినాప్సిస్ సంస్థ ప్రతినిధులు

## జేఎన్‌టీయూకు ఉచితంగా రూ.150 కోట్ల సాఫ్ట్‌వేర్

హైదరాబాద్, న్యూస్‌టుడే: అమెరికాకు చెందిన సినాప్సిస్ సంస్థ రూ.150 కోట్ల విలువచేసే ఒక సాఫ్ట్‌వేర్‌ను జేఎన్‌టీయూ హైదరాబాద్‌కు ఉచితంగా ఇచ్చింది. మూడేళ్ల వ్యవధితో నిరుడు నవంబరులో కుదిరిన ఒక ఒప్పందం మేరకు ఈ వీఎల్ఎస్ఐ సాఫ్ట్‌వేర్‌ను శుక్రవారమిక్కడ లాంఛనంగా యూనివర్సిటీకి అందజేసింది. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ విభాగం అధ్యాపకులు ప్రమాణాలు మెరుగపరచుకునేందుకు, విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంచుకునేందుకు ఇది దోహదం చేస్తుంది. తమ విద్యార్థులు ఉద్యోగావకాశాలను మెరుగుపరచుకునేందుకు ఈ సాఫ్ట్‌వేర్ తోడ్పడుతుందని జేఎన్‌టీయూ ఉపకులపతి డీఎన్ రెడ్డి చెప్పారు.